# ఎల్లో సింగం
YELLOW SINGAM
డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి
సంపుటి: 1 | సంచిక: 183 | పేజీలు 11 | వెల 4/- | మంగళవారం 1 జూలై 2025


## అమరావతి క్వాంటం వ్యాలీ..

# భవిష్యత్తు భారతానికి విజ్ఞాన ద్వారం



- క్వాంటం టెక్నాలజీకి తొలి అడుగు.. అమరావతిలో నుంచే
- విజ్ఞానంతో అభివృద్ధి దిశగా ఏపీ
- ప్రతి పౌరుడికీ టెక్ సేవలు
- అమరావతి నుంచి టెక్నాలజీకి కొత్త వెలుగు
- డేటా నుంచి అభివృద్ధి దాకా: క్వాంటంతో శకం ప్రారంభం
- స్టార్టప్‌లకు గేట్వే.. అమరావతి క్వాంటం వ్యాలీ
- భవిష్యత్ భారతానికి టెక్ మార్గనిర్దేశం
- విజ్ఞానంతో పాలన.. అభివృద్ధికి దిశ
- క్వాంటం టెక్నాలజీకి గుండెగా అమరావతి
- ప్రపంచానికి మార్గం చూపే భారత క్వాంటం కేంద్రం
- కోడ్ నుంచి క్వాంటం దాకా: ఏపీ ముందంజ
- 2026లో ప్రపంచాన్ని ఆకర్షించే అమరావతి
- పాలనలో టెక్నాలజీ, ప్రజలలో నూతన ఆశయం
- క్వాంటం వ్యాలీ వర్క్‌షాప్‌లో సీఎం చంద్రబాబు

3

## భవిష్యత్ టెక్నాలజీకి నూతన రాజధాని

- అమరావతి క్వాంటమ్ వ్యాలీ: సీఎం చంద్రబాబు

- భవిష్యత్ టెక్నాలజీకి కేంద్రంగా అమరావతి
- 2026లో క్వాంటమ్ సిస్టమ్ ప్రారంభం
- రూ. 1000 కోట్లు స్టార్టప్‌లకు
- ఐబీఎం, టీసీఎస్ భాగస్వామ్యం
- క్వాంటమ్ అకాడమీ ద్వారా 500 మందికి శిక్షణ
- దేశవ్యాప్తంగా 152 సంస్థలు క్వాంటమ్‌లో
- విదేశీ కంపెనీలకు ఆకర్షణగా అమరావతి
- 50 ఎకరాల్లో టెక్ పార్క్ నిర్మాణం
- లక్షల ఉద్యోగాలు.. వేల కోట్ల పెట్టుబడులు

2



## అమరావతి.. దక్షిణాసియాలో తొలి క్వాంటమ్ టెక్ హబ్!



- లక్ష ఉద్యోగాల లక్ష్యంతో టెక్నాలజీ విప్లవం ప్రారంభం
- చంద్రబాబు సాంకేతిక విజన్‌కు క్వాంటమ్ టెక్నాలజీ ద్వారా కొత్త దిశ
- లక్ష ఉద్యోగాలు, 50కి పైగా యూనికార్న్‌లు లక్ష్యంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ
- డేటా, సైన్స్, ఇన్నోవేషన్‌కు కేంద్రంగా మారుతున్న ప్రజారాజధాని
- ఐబీఎం, టీసీఎస్, హెచ్‌సీఎల్, టెక్ మహీంద్రతో భాగస్వామ్యాలు
- ఏపీని బ్రెయిన్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో లోకేష్ స్పష్టత

4







# భవిష్యత్ టెక్నాలజీకి నూతన రాజధాని

## అమరావతి క్యాంటమ్ వ్యాలీ: సీఎం చంద్రబాబు

- 2026లో క్యాంటమ్ సిస్టమ్ ప్రారంభం
- రూ. 1000 కోట్లు స్టార్టప్‌లకు
- ఐబీఎం, టీసీఎస్ భాగస్వామ్యం
- క్యాంటమ్ అకాడమీ ద్వారా 500 మందికి శిక్షణ
- దేశవ్యాప్తంగా 152 సంస్థలు క్యాంటమ్‌లో
- విదేశీ కంపెనీలకు ఆకర్షణగా అమరావతి
- 50 ఎకరాల్లో టెక్ పార్క్ నిర్మాణం
- లక్షల ఉద్యోగాలు.. వేల కోట్ల పెట్టుబడులు

**అమరావతి, జూన్ 30(ఎల్లో సింగం):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతిని క్యాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా అభివృద్ధి చేయడానికి భారీ స్థాయిలో చర్యలు తీసుకుంటోంది. ఈ దిశగా భాగంగా జూన్ 30, సోమవారం నాడు విజయవాడలోని నోవాటెల్ హోటల్ లో అమరావతి క్యాంటమ్ వ్యాలీ వర్క్‌షాప్ 2025 ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, దేశ విదేశాల నుండి వచ్చిన ఐటీ రంగ నిపుణులు, బహుళజాతి సంస్థల అధినేతలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఫార్మా, వాణిజ్య రంగ ప్రతినిధులు హాజరయ్యారు. వర్క్‌షాప్‌లో "Envisioning Amaravati as a Global Capital for Quantum Technologies" అనే అంశంపై మేధో మథన సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా దేశంలోని ఐటీ దిగ్గజాలు ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సహకారంతో అమరావతిలో క్యాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. జనవరి 1, 2026 నాటికి అమరావతిలో దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్యాంటమ్ సిస్టమ్ అమలులోకి రానున్నట్లు ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సంస్థలలో మైక్రోసాఫ్ట్, అమెజాన్, ఎల్ అండ్ టీ, బ్యాంక్ ఆఫ్ అమెరికా, హెచ్‌సీఎల్, ఐఐటీ మద్రాస్, ఫైజర్, రెడ్డీస్ ల్యాబ్స్, భారత్ బయోటెక్ వంటి సంస్థల ప్రతినిధులు కూడా ఉన్నారు.

ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మాట్లాడుతూ,



క్యాంటమ్ వ్యాలీ వల్ల రాష్ట్ర యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉందని తెలిపారు. కాటమనేని భాస్కర్ మాట్లాడుతూ, రూ. 1000 కోట్ల క్యాంటమ్ స్టార్టప్ ఫండ్‌ను రూపొందించనున్నామని, వచ్చే ఏడాది 500 మందికి ప్రత్యేకంగా ట్రైనింగ్ అందించనున్నామని వెల్లడించారు.

క్యాంటమ్ టెక్నాలజీ ద్వారా హార్డ్‌వేర్, చిప్ డిజైన్, ఆరోగ్యం, వ్యవసాయం, రక్షణ, విద్య, న్యాయ వ్యవస్థ వంటి అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు సాధ్యమవుతాయన్నారు. అమరావతి క్యాంటమ్ అకాడమీని కూడా ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ సహాయ మంత్రి డా. జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, నేషనల్ క్యాంటమ్ మిషన్ భారతదేశ టెక్నాలజీ అభివృద్ధికి కీలకమైనదని, అమరావతి క్యాంటమ్ వ్యాలీ దీనికి సారథ్యం వహిస్తుందని అన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 152 సంస్థలు క్యాంటమ్ రంగంలో పనిచేస్తుండగా, అమరావతి




కేంద్రంగా లైట్‌హౌస్‌గా మారనుందని తెలిపారు.

ఈ వర్క్‌షాప్‌లో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ పరిశీలించి, విద్యార్థులు, స్టార్టప్‌ల ఆవిష్కరణలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అమరావతి క్యాంటమ్ డిక్లరేషన్‌ను అధికారికంగా విడుదల చేశారు.

ఈ భవిష్యత్ టెక్నాలజీ కేంద్రం వల్ల లక్షలాది మంది ఉద్యోగాలు, వేల కోట్ల పెట్టుబడులు, అంతర్జాతీయ గుర్తింపు రాష్ట్రానికి లభించనున్నట్లు అధికారులు తెలిపారు. అమరావతి 50 ఎకరాల్లో నిర్మించనున్న క్యాంటమ్ పార్క్ ద్వారా దేశంలోనే కాక, ప్రపంచంలోకే మార్గనిర్దేశక కేంద్రంగా మారుతుందని విశ్వాసం వ్యక్తమైంది.


## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనీ కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం" ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

**మీరు పంపవలసినవి:**

1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
Email Id: yellowsingamcbn@gmail.com
Website : https://www.yellowsingam.com

# అమరావతి క్వాంటం వ్యాలీ..

# భవిష్యత్తు భారతానికి విజ్ఞాన ద్వారం

- క్వాంటం టెక్నాలజీకి తొలి అడుగు.. అమరావతిలో నుంచే
- విజ్ఞానంతో అభివృద్ధి దిశగా ఏపీ ప్రతి పౌరుడికీ టెక్ సేవలు
- అమరావతి నుంచి టెక్నాలజీకి కొత్త వెలుగు
- డేటా నుంచి అభివృద్ధి దాకా: క్వాంటంతో శకం ప్రారంభం
- స్టార్టప్‌లకు గేట్వే.. అమరావతి క్వాంటం వ్యాలీ
- భవిష్యత్ భారతానికి టెక్ మార్గనిర్దేశం
- విజ్ఞానంతో పాలన.. అభివృద్ధికి దిశ
- క్వాంటం టెక్నాలజీకి గుండెగా అమరావతి
- ప్రపంచానికి మార్గం చూపే భారత క్వాంటం కేంద్రం
- కోడ్ నుంచీ క్వాంటం దాకా: ఏపీ ముందంజ
- 2026లో ప్రపంచాన్ని ఆకర్షించే అమరావతి
- పాలనలో టెక్నాలజీ, ప్రజలలో నూతన ఆశయం
- క్వాంటం వ్యాలీ వర్క్‌షాప్‌లో సీఎం చంద్రబాబు



**విజయవాడ, జూన్ 30(ఎల్లో సింగం) :** అమెరికాలో సిలికాన్ వ్యాలీ ఉంటే అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయాలన్నది తమ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 2026 జనవరి 1 నాటికి క్వాంటం వ్యాలీ ప్రారంభం అవుతుందని ఆయన వెల్లడించారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ భాగస్వామ్యంతో ఈ క్వాంటం వ్యాలీ పార్క్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు. అమరావతి క్వాంటం వ్యాలీపై ఏర్పాటు చేసిన నేషనల్ వర్క్ షాప్‌కు సీఎం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విజయవాడలో నిర్వహించిన నేషనల్ వర్క్ షాప్‌కు ఐటీ, ఫార్మా, వాణిజ్య, నిర్మాణ రంగాలకు చెందిన ప్రముఖ బహుళ జాతి సంస్థల ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌ను క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నట్టు వివరించారు. క్వాంటం కంప్యూటింగ్‌ను భారత్ అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వర్క్ షాప్‌లో సీఎం మాట్లాడుతూ “ నేను తొలిసారి సీఎం అయినప్పుడు ఐటీ పరిశ్రమ విస్తరిస్తోంది. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌ను కలిసి ఐటీ విస్తరణపై చర్చించా. పీపీపీ విధానంలో హైటెక్ సిటీ కట్టాలని ఎల్ అండ్ టీని కోరాను. ఆ తర్వాత ఆ సంస్థ బెంగుళూరు, గురుగాంవ్‌లోనూ ఐటీ భవనాలు కట్టింది. భవిష్యత్ లో భారత్ అతిపెద్ద ఐటీ హబ్ గా మారుతుందని అప్పుడే చెప్పాను. ఉమ్మడి ఏపీలో ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేశాను. రాజధాని అమరావతికి అనేక ఐటీ సంస్థలు వస్తున్నాయి. అధునాతన సాంకేతిక కేంద్రంగా అమరావతిని మారుస్తాం. అమరావతికి రావాలని స్టార్టప్ కంపెనీలను ఆహ్వానిస్తున్నాం” అని సీఎం చంద్రబాబు వివరించారు.

### 2026 జనవరికి అమరావతిలో క్వాంటం వ్యాలీ

నేషనల్ క్వాంటం మిషన్‌ను కేంద్రం ప్రకటించిన వెంటనే అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ లాంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. “క్వాంటం వ్యాలీ పార్క్ కు అనుబంధంగా పూర్తిస్థాయి ఎకో సిస్టమ్ ఏర్పాటు చేసి, వందకు పైగా యూజ్ కేసెస్ ను పరీక్షిస్తాం. ఓ మిషన్ తీసుకువచ్చి అమరావతికి క్వాంటం కంప్యూటర్ వచ్చేసింది అనుకోవటం లేదు. వివిధ ఉపకరణాల నుంచి రియల్-టైమ్ డేటా విశ్లేషణకు, వ్యవసాయంలో మట్టి తేమ వంటి అంశాలను పర్యవేక్షించడానికి క్వాంటం కంప్యూటింగ్ అవసరం. క్వాంటం టెక్నాలజీ, డీప్ టెక్నాలజీ, ఏఐలు ఇప్పుడు సరికొత్త సాంకేతిక విప్లవం. ఈ రంగాల్లో ఏపీకి కొన్ని సానుకూలతలు ఉన్నాయి. ఏపీలో స్పేస్ సిటీ, స్పేస్ టెక్నాలజీ, డిఫెన్స్, ఎరో స్పేస్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో చాలా అవకాశాలు ఉన్నాయి. ఏపీలో ప్రభుత్వ సేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నాం. ఆగస్టు 15 నుంచి వందశాతం పౌరసేవలు వాట్సప్ ద్వారానే అందిస్తాం. డేటా లేక్‌పై ఏపీ ప్రస్తుతం పనిచేస్తోంది. పౌరుల నివాసాలు జియో ట్యాగింగ్, సర్వీస్ డెలివరీ, ఆన్ లైన్ ఫైల్స్, క్లౌడ్ డేటాలను పాలనలో వినియోగిస్తున్నాం. సీసీ కెమెరాలు, సెన్సార్లు, వేరబుల్స్ ద్వారా రియల్ టైమ్ డేటా వస్తోంది. వీటిని విశ్లేషించాలంటే క్వాంటం కంప్యూటింగ్ అవసరం. వ్యవసాయ రంగంలో భూమిలో తేమ, ఎరువుల వినియోగం లాంటి అంశాలను కూడా క్వాంటం కంప్యూటింగ్ తో అనుసంధానిస్తే అద్భుతాలు చేయొచ్చు. క్వాంటం టెక్నాలజీలో స్టార్టప్‌లు కూడా వస్తే అవకాశాలు విస్తృతం అవుతాయి. ఫార్మా రంగంలోనూ, వ్యక్తుల ఔషధ వినియోగం వంటి వాటిపై కూడా పరిశోధనలు సాగించవచ్చు. క్వాంటం కంప్యూటింగ్ సాంకేతికతను మరో స్థాయికి చేరుస్తుంది” అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

### క్వాంటం టెక్నాలజీలో పెట్టుబడులు, స్టార్టప్‌లకు ఆహ్వానం

క్వాంటం రంగంలో స్టార్టప్‌లు రావడానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఆవిష్కరణకు ఆకాశమే హద్దు అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి సహా ఐదు ప్రాంతాల్లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటుచేస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పరిశ్రమలు, స్టార్టప్‌లకు సూచించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ “ఈ మూమెంటంలో బహుళజాతి కంపెనీలు భాగస్వాములు కావాలి. ఇప్పుడే పెట్టుబడులతో ముందుకు రావాల్సిన అవసరం ఉంది. భారత్‌లోనే ఉత్పత్తులు తయారు చేసి ఇక్కడి మార్కెట్‌ను వినియోగించుకోవాలి. ఏపీలోనూ వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్‌ను తయారుచేయాలని లక్ష్యం నిర్దేశించుకున్నాం.

పాలనలో పారదర్శకత, వేగం, జవాబుదారీతనం తీసుకురావడానికి ఐటీ ఒక్కటే మార్గమని బలంగా విశ్వసించాను. హైదరాబాద్‌లో హైటెక్ సిటీని నిర్మించడం ద్వారా ఒక బలమైన ఐటీ ఎకోసిస్టమ్‌ను సృష్టించాం. ఫలితంగా ఇప్పుడు సైబరాబాద్ ప్రపంచ ఐటీ కేంద్రంగా మారిందని గుర్తుచేశారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ఆదాయంలో 75 శాతం హైదరాబాద్ నుంచే వస్తోంది. అమరావతి క్వాంటం వ్యాలీ దేశానికి మార్గనిర్దేశనం చేయాలి” అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### క్వాంటం టెక్నాలజీ విజన్ లక్ష్యాలను మంత్రి లోకేష్ సాధించాలి

కార్నెగీ మెలన్ యూనివర్సిటీలో చదువుకున్న నారా లోకేష్ ఐటీ శాఖ మంత్రిగా ఉండటం సంతోషదాయక మని గతంలో ఈ శాఖను గ్రాడ్యుయేషన్ చదువుకున్న వారు నిర్వర్తించారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. లోకేష్‌కు క్వాంటం వ్యాలీ ద్వారా ఒక విజన్ లక్ష్యాలను సాధించే బాధ్యతను అప్పగించానని ముఖ్యమంత్రి తెలిపారు. తాను నిత్య విద్యార్థినని, భవిష్యత్ టెక్నాలజీని పాలనకు, అభివృద్ధికి ఎలా సమ్మిళితం చేయాలన్నదే తన లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ఈ లక్ష్యాలను కేంద్ర ప్రభుత్వం సహకారంతో సాధిస్తామని ఆయన అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేయనున్న క్వాంటం కంప్యూటర్ ప్రోటోటైప్‌ను ఐబీఎం నేషనల్ వర్క్ షాప్‌లో ప్రదర్శించింది. నేషనల్ వర్క్ షాప్‌లో భాగంగా ఏర్పాటు చేసిన క్వాంటం టెక్నాలజీ స్టార్టప్‌లను మంత్రి లోకేష్‌తో కలిసి సీఎం పరిశీలించారు.






# అమరావతి.. దక్షిణాసియాలో తొలి క్యాంటమ్ టెక్ హబ్!

## - లక్ష ఉద్యోగాల లక్ష్యంతో టెక్నాలజీ విప్లవం ప్రారంభం

- చంద్రబాబు సాంకేతిక విజన్‌కు క్యాంటమ్ టెక్నాలజీ ద్వారా కొత్త దిశ
- లక్ష ఉద్యోగాలు, 50కి పైగా యూనికార్న్‌లు లక్ష్యంగా అమరావతి క్యాంటమ్ వ్యాలీ
- డేటా, సైన్స్, ఇన్నోవేషన్‌కు కేంద్రంగా మారుతున్న ప్రజారాజధాని
- ఐబీఎం, టీసీఎస్, హెచ్‌సీఎల్, టెక్ మహీంద్రతో భాగస్వామ్యాలు
- ఏపీని బ్రెయిన్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో లోకేష్ స్పష్టత




**అమరావతి, జూన్ 30(ఎల్లో సింగం):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ అని, ప్రజారాజధాని అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్యాంటమ్ వ్యాలీగా మారుస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. విజయవాడలోని నోవాటెల్ హోటల్‌లో సోమవారం నిర్వహించిన అమరావతి క్యాంటమ్ వ్యాలీ వర్క్ షాప్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పాల్గొన్న మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఈ వర్క్ షాప్నకు హాజరైన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, సాంకేతిక నిపుణులు, విద్యారంగ ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు, ఇతర అధికారులకు స్వాగతం పలుకుతున్నా నన్నారు. అమరావతి వర్క్ షాప్-2025కు మిమ్మల్ని స్వాగతించడం గౌరవంగా భావిస్తున్నా. ఈ సమావేశం దేశంలో అత్యుత్తమ క్వాంటమ్ మేధావుల సమావేశం మాత్రమే కాదు. దేశంలో ఓ కీలక మలుపు కానుంది. భవిష్యత్లో రాబోయే సాంకేతిక విప్లవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వం వహించేందుకు సిద్ధంగా ఉన్నారనే సంకేతాన్ని ఇస్తోందని మంత్రి లోకేష్ అన్నారు.

అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్యాంటమ్ వ్యాలీగా మార్చాలనేది మా లక్ష్యం. ఇక్కడ ఆలోచనలు ఆవిష్కరణలుగా, ఆవిష్కరణలు పరి శ్రమలుగా మారేలా ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తాం. ఇది ఒకరోజు కార్యక్రమం కాదు. ఇది దేశవ్యాప్తంగా ప్రారంభమైన ఉద్యమం. ఇందుకు ఆంధ్రప్రదేశ్ కేంద్ర బిందువుగా నిలవబోతోంది. క్యూబిట్ ఆర్కిటెక్చర్ నుంచి క్రయో ఎలక్ట్రానిక్స్ వరకు, ఆల్గోరిథం అభివృద్ధి నుంచి అంతర్జాతీయ క్వాంటమ్ ప్రమాణాల వరకు మేం పూర్తిస్థాయిలో క్వాంటమ్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తాం. దేశంలో అత్యంత అభివృద్ధి చెందిన 156 క్యూబిట్లను కలిగిన ఐబీఎం క్యాంటమ్ సిస్టమ్-2 త్వరలోనే అమరావతిలో అందుబాటులోకి రానుంది. ఇది చాలా గర్వించదగ్గ విషయం. ఆసియాలో మొట్టమొదటి క్వాంటమ్ ప్రమాణాల టెస్ట్‌ను ఎన్పీఎల్, ఐఈఈఈ, సీయాక్, ఏడబ్ల్యూఎస్ భాగస్వామ్యంతో ఏర్పాటుచేస్తాం. ఐబీఎం, టీసీఎస్, హెచ్‌సీఎల్, టెక్ మహీంద్ర వంటి అగ్రగామి సంస్థల సహకారంతో క్యాంటమ్ స్టారప్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తాం. ఈ కార్యాచరణకు వ్యూహాత్మక దూరదృష్టి ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన జాతీయ క్వాంటమ్ మిషన్‌కు అనుసంధానంగా, గ్లోబల్ భాగస్వామ్యాలతో క్వాంటమ్ వ్యాలీ నిర్మిస్తాం. ఐఐటీలు, ఐఐఎస్, టోక్యో యూనివర్సిటీల సహకారం తీసుకుంటామని మంత్రి లోకేష్ తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ. చంద్రబాబు మొదటి చాప్టర్ ఐటీ అన్నప్పుడు నేను ఏడో తరగతి చదువుతున్నాను. దక్షిణాసియా క్వాంటమ్ కేంద్రంగా అమరావతి అభివృద్ధి చెందుతుంది. సాఫ్ట్వేర్ రంగానికి సిలికాన్ వ్యాలీ ఎలాగో.. అమరావతిలో క్యాంటమ్ వ్యాలీ అభివృద్ధి చెందుతుంది. చంద్రబాబు విజన్ సాధనకు అనుగుణంగా పనిచేస్తూ ప్రపంచపటంలో అమరావతి క్యాంటమ్‌కు చోటు దక్కేలా కృషిచేద్దామని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు లాంటి నాయకుడు ఉండటం మన అదృష్టం. విజన్ అంటే ఇప్పుడు వెలా సిటీ, ఇన్నోవేషన్. గ్లోబల్ రేస్‌లో చేరడం కాదు.. మనమే దారి చూపాలి. ఫలితంగా ఏపీ బ్రెయిన్ క్యాపి టల్ గా మారుతుంది. క్వాంటమ్ సైన్స్‌ను ఇంజనీరింగ్‌లోనూ భాగం చేస్తున్నాం. అమరావతిని క్యాంటమ్ టెక్నాలజీలకు కేంద్రంగా మారుస్తాం. ఇన్నోవేటివ్, స్టార్టప్లకు ఈ క్యాంటమ్ వ్యాలీ పార్క్ ఓ లాంచ్ ప్యాడ్ అవుతుందని మంత్రి లోకేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమ నేని, ఐబీఎం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ సందీప్ పటేల్, ఐబీఎం క్వాంటమ్ అడాప్షన్ వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రోడర్, టీసీఎస్ టెక్నాలజీ, స్టాఫ్ట్ వేర్ అండ్ సర్వీసెస్ ప్రెసిడెంట్ వి.రాజన్న. ఎల్ అండ్ టీ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, అడ్వైజర్ ఎంవీ సతీష్, ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కే.మధు మూర్తి, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోఠి, తిరుపతి ఐఐటీ డైరెక్టర్ కె.ఎన్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా రొట్టెల పండుగ

- దూర ప్రాంతాలనుంచి తరలివచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు
- మంత్రి పొంగూరు నారాయణ వెల్లడి

**నెల్లూరు, జూన్ 30(ఎల్లో సింగం):** కుల మతాలకు అతీతంగా, మతసామరస్యానికి ప్రతీకగా జూలై 6 నుంచి నెల్లూరులో జరిగే రొట్టెల పండుగకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి ఈ పండుగ జరిగే బారా షహీద్ దర్గాలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. స్వర్ణాల చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించే పనులను జెండా ఊపి అయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డితో అభివృద్ధి పనుల గురించి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చరిత్రలో నిలిచిపోయేలా బారాషాహిద్ దర్గా లో రొట్టెల పండుగకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 2014-2019లో తాను మంత్రిగా ఉన్న సమయంలో దర్గాలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రోడ్లు, టాయిలెట్స్ ఏర్పాటు చేశామన్నారు. ప్రత్యేకించి మహిళా భక్తుల కోసం రూమ్‌లు నిర్మించామని వివరించారు. దర్గాలో హాల్ నిర్మాణానికి సీఎం చంద్రబాబు ఐదు కోట్ల రూపాయల నిధులు విడుదల చేశారని.. మెరుగైన డిజైన్‌తో హాల్ నిర్మించేందుకు రూ. 9 కోట్లు ఖర్చవుతుందని వివరించారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వక్ఫ్ బోర్డు అధికారులు చర్చించి హాల్ డిజైన్ ఫైనల్ చేస్తున్నారని.. రొట్టెల పండుగ అయిన వెంటనే పనులను ప్రారంభిస్తామన్నారు. భక్తులు కోరిన కోరికలు నెరవేరుతున్నాయి కాబట్టి దేశ విదేశాల నుంచి భారీగా భక్తులు వస్తున్నారని.. వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 75 శాతం పనులు పూర్తయ్యాయని.. మరో రెండు రోజుల్లో మిగిలిన పనులు పూర్తి చేస్తామన్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని



మీడియాకు తెలిపారు. అనంతరం కోటంరెడ్డి మాట్లాడుతూ.. మంగళవారం సాయంత్రం ఆరు గంటలకి బారాషహీద్ దర్గా కమిటీ నూతన అధ్యక్షుని ప్రమాణస్వీకారం ఉంటుందని తెలిపారు. మంత్రి పొంగూరు నారాయణ, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అజీజ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నగర అధ్యక్షుడు మామిడాల మధు, మైనార్టీ నాయకులు, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రూ.15 కోట్లతో జల వనరుల శాఖలో అభివృద్ధి పనులు

- కూటమి ప్రభుత్వంలో జల వనరుల శాఖకు పునరుత్తేజం
- దివిసీమకు సాగునీరు విడుదల చేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్
- మోపిదేవి వార్పులో ఎల్ఎఫ్ఆర్ వద్ద గేట్లకు ప్రత్యేక పూజలు
- కృష్ణమ్మకు సారె సమర్పించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్





మోపిదేవి జూన్ 30 ఎల్లో సింగం న్యూస్

ఏడాదిలోనే రూ.15 కోట్లతో జల వనరుల శాఖలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పులిగడ్డ ఆక్విడెక్టు ద్వారా దివిసీమకు సాగునీరు విడుదల చేశారు. మోపిదేవి వార్పులో ఎల్.ఎఫ్.ఆర్ వద్ద గేట్లకు పూజలు చేసి నీటిని విడుదల చేసి కృష్ణమ్మకు సారె సమర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్.డీ.ఏ ప్రభుత్వంలో నియోజకవర్గంలో జల వనరుల శాఖకు పునరుత్తేజం కలిగిందన్నారు. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ రంగం అస్థవ్యస్తంగా మారిందన్నారు. వైసీపీ హయాంలో కనీసం లాకుల గేట్లు కూడా మార్చలేదని, పులిగడ్డ ఆక్విడెక్టు దయనీయ స్థితికి చేరుకుందన్నారు. చిల్లులు పడిన గేట్లు చూసి తాము ఉద్యమాలు చేసినా నాటి ప్రభుత్వం స్పందించలేదన్నారు. ఎన్.డీ.ఏ ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సహకారంతో నియోజకవర్గంలో ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేశామన్నారు. పులిగడ్డ ఆక్విడెక్టు రూ.కోటీ 30 లక్షలతో సమగ్ర అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఔట్ ఫాల్ స్లూయిజుల పునర్నిర్మాణానికి నాబార్డ్ ద్వారా రూ.36 కోట్లు మంజూరుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో నియోజకవర్గంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వచ్చే వేసవి నాటికి అన్ని పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సముద్రపు, నది కరకట్టల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సహకారంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, తూర్పు కృష్ణా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, చల్లపల్లి, నాగాయలంక డీసీ చైర్మన్లు నిడమానూరు దిలీప్ కుమార్, బండ్రెడ్డి మల్లికార్జునరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, మాజీ సీడీసీ చైర్మన్ రావి నాగేశ్వరరావు, టీడీపీ, జనసేన, బీజేపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, నడకుదుటి జనార్ధనరావు, పూషడపు రత్నగోపాల్, మర్రె గంగయ్య, సనకా ప్రశాంత్, సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు, మాజీ ఎంపీపీలు బండే కనకదుర్గ, మోర్ల జయలక్ష్మి, ఆసుపత్రి డైరెక్టర్ కృష్ణకుమారి, జనసేన చల్లపల్లి టౌన్ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు, ఇరిగేషన్ శాఖ ఈఈ రావెళ్ల రవికిరణ్, డీఈఈలు దాసరి గౌతమి, జే.బాబూ నాయక్, వైస్ ఎంపీపీ కడవకొల్లు సీతా రామాంజనేయులు, కూటమి నాయకులు గుడివాక శివరావు, కోసూరు శివాజీ, బాదర్ల లోలాక్షు నాయుడు, అడపా రాంబాబు, మండలి యుగంధర్, మెరకనపల్లి నరేష్, ముద్దినేని చంద్రరావు, బావిరెడ్డి వెంకటేశ్వరరావు, బచ్చు శ్రీహరి, కాగిత రామారావు, లింగం బాబూరావు, చెన్ను బాబూరావు, యలవర్తి నాగ మునేశ్వరరావు, జరుగు పోతురాజు, యడ్లపల్లి బుజ్జి, సుగ్గన పవన్ కుమార్, తోట సోమశేఖర్, మండలి శివప్రసాద్, మండలి సుధీర్, నీటి సంఘాల అధ్యక్షులు, అధికారులు పాల్గొన్నారు.

# గజపతినగరం మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం లో పాల్గొన్న ఎమ్మెల్యే

- తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుంది,
- గజపతినగరం మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న పోలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్,



శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూన్ 30

తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఉంటుందని ఎస్.కోట శాసన సభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి, తెలిపారు. సోమవారం ఉదయం గజపతినగరం మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణంలో చైర్మన్ పి పి వి గోపాల్ రాజు మరియు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి పోలీస్ బ్యూరో సభ్యులు పోస్పాటి అసాధ్య రాజు జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శృంగవరపుకోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి, పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని నామినేటెడ్ పదవుల్లో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి స్థానం దక్కిందని ఆనాడు జిల్లాలో మేమందరం రాష్ట్ర పోలీస్ బ్యూరో సభ్యులు అశోక్ గజపతిరాజు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేశామనన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రివర్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు, మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్, జనసేన నాయకులు పడాల అరుణ మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా స్కంద పంచమి వేడుకలు

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి పట్టణ పరిధిలో ఉన్న తారకరామా కాలనీలో ఉన్న కోదండరామస్వామి ఆలయంలో ఘనంగా స్కంద పంచమి పూజలు సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం నుంచి మళ్లీ దేవసేన సుబ్రమణ్య స్వామి వారి మరో అవతారమైన జంట నాగుల రూపంలో ఉన్న నాగదేవతకు భక్తులు పాలు పళ్ళు పూలు కొబ్బరికాయలు చిమ్మిలి నైవేద్యం పెట్టి ఘనంగా ఈ పూజలు



జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేణు గోపాలస్వామి మాట్లాడుతూ స్కంద పంచమిని పురస్కరించుకొని సుబ్రహ్మణ్యస్వామి సహిత నాగదేవతలకు పూజించడం ద్వారా సంపూర్ణ ఆయురారోగ్యాలు, వివాహం, సంతానం, ఉద్యోగం తో పాటు గ్రహ దోష నివారణ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోదండరామస్వామి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాపులపాడు మండలంలో 1200 ఓటర్లు మించిన పోలింగ్ బూత్లు పునర్వ్యవస్థీకరించాలి

- గన్నవరం టి.డి.పి. పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు
- బాపులపాడులో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన తహాశీల్దార్ బి.మురళీకృష్ణ



బాపులపాడు ఎల్లో సింగం ప్రతినిధి జూన్ 30

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ సూచనలతో ఈరోజు ఉదయం బాపులపాడు తహాశీల్దారు కార్యాలయంలో మండల తహాశీల్దారు బి.మురళీకృష్ణ అధ్యక్షతన మండలస్థాయి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మండలానికి సంబంధించిన ఓటర్ల జాబితా పరిస్థితి, పోలింగ్ బూత్ ల వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా బి.మురళీకృష్ణ మాట్లాడుతూ గన్నవరం నియోజక వర్గంలో నేటికి నాలుగు మండలాల్లో 2,79,107 మంది ఓటర్లుగా నమోదయ్యారని, బాపులపాడు మండలంలో 72,101 మంది ఓటర్లుగా నమోదయ్యారని గత సాధారణ ఎన్నికలనాటికి మండలంలో 83 పోలింగ్ స్టేషన్లు వుండగా రాజకీయ పార్టీల ప్రతినిధుల విజ్ఞప్తుల మేరకు బాపులపాడు మండలం, కాకులపాడు గ్రామం నుంచి విడగొట్టి రంగయ్యప్పారావుపేట గ్రామానికి ప్రత్యేకంగా 240 నెంబరుతో కొత్తగా పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఈ సమావేశంలో గన్నవరం నియోజకవర్గ టి.డి.పి. పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ మండలంలో మొత్తం ప్రస్తుతం వున్న 84 పోలింగ్ బూత్ లలో 7 పోలింగ్ బూత్ లలో 1200 ఓటర్లు మించి వున్నారని, వీటిని పునర్వ్యవస్థీకరించి 2 పోలింగ్ స్టేషన్లుగా విడగొట్టి పోలింగ్ సమయంలో ఓటర్లు నిర్ణీత సమయానికే సక్రమంగా ఓట్లు వేసుకోవటానికి అవకాశం కల్పించాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల విజ్ఞప్తుల మేరకు బాపులపాడు మండలం, కాకులపాడు గ్రామం నుంచి విడగొట్టి రంగయ్యప్పారావుపేట గ్రామానికి ప్రత్యేకంగా 240 నెంబరుతో కొత్తగా పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఈ సమావేశంలో గన్నవరం నియోజకవర్గ టి.డి.పి. పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ మండలంలో మొత్తం ప్రస్తుతం వున్న 84 పోలింగ్ బూత్ లలో 7 పోలింగ్ బూత్ లలో 1200 ఓటర్లు మించి వున్నారని, వీటిని పునర్వ్యవస్థీకరించి 2 పోలింగ్ స్టేషన్లుగా విడగొట్టి పోలింగ్ సమయంలో ఓటర్లు నిర్ణీత సమయానికే సక్రమంగా ఓట్లు వేసుకోవటానికి అవకాశం కల్పించాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో బాపులపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో పి.ఎస్.నెం. 184 సింగన్నగూడెం, పి.ఎస్.నెం. 197, 198 మల్లవల్లి, పి.ఎస్.నెం.209, 218, 221 బాపులపాడు పోలింగ్ స్టేషన్లను విశాలమైన ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఇదే విషయాలను గన్నవరం నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరుగారికి వ్రాసిన విజ్ఞాపన పత్రాని తహాశీల్దారు బి. మురళీకృష్ణకు అందజేశారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు వడ్డి శివనాగేశ్వరరావు (జనసేన), తోట మురళి (బి.జె.పి.), క్లస్టర్ ఇన్చార్జి సి.హెచ్. లక్ష్మీనారాయణ, ఎలక్షన్ సెల్ అసిస్టెంట్ వి.వి.శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత దగ్గరగా పల్లెనిద్ర

## జిల్లా ఎస్పీ శ్రీ ఆర్.గంగాధరరావు ఐపిఎస్



**మచిలీపట్నం:జూన్ 30::ఎల్లో సింగం**

కృష్ణా జిల్లా ఎస్పీ శ్రీ ఆర్. గంగాధరరావు, ఐపిఎస్., గారి ఆదేశాల మేరకు, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలతో సత్సంబంధాలు మెరుగుపరచేందుకు, పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ అధికారులు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో రాత్రి సమయంలోనే బస చేస్తూ, ప్రజలతో చర్చలు నిర్వహించి వారి సమస్యలు తెలుసుకుంటున్నారు.గ్రామాల అంతర్గత శాంతి భద్రతలు, ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకోవడం మరియు పోలీసింగ్‌ను ప్రజలకు మరింత దగ్గర చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని క్రమంగా విస్తరిస్తూ, పోలీస్ మరియు ప్రజల మధ్య పరస్పర విశ్వాసాన్ని పెంపొందించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు.నేరాల నివారణ, మహిళల భద్రత, యువతకు మార్గనిర్దేశం వంటి అంశాలపై గ్రామస్థులతో చర్చలు జరిపి, వారి అభిప్రాయాలను కూడా తెలుసుకుంటున్నారు."పోలీసింగ్‌లో పారదర్శకత పెరిగి ప్రజలకు నమ్మకం కలిగేలా పల్లెనిద్రలు ఉపయోగపడతాయని, పోలీస్ వ్యవస్థ ప్రజల కోసం పని చేస్తుందన్న నమ్మకాన్ని ఈ కార్యక్రమం కలిగించనుందని" అని పోలీస్ అధికారులు తెలియజేశారు.

## కేజీబీవీ పాఠశాలకు శారదా కర్మాగారం ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి చొరవతో సిఎస్ఆర్ నిధులతో 70 పరుపుల వితరణ



**శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూన్ 30 :-**

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాలలో ఈ నెల 25వ తారీఖున జరిగిన అగ్ని ప్రమాదంలో సుమారు 250 పరుపులు ఖాళీ బూడిద అయ్యాయి విషయం తెలుసుకున్న శృంగవరపుకోట ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన విషయం అందరికీ తెలిసినదే, విద్యార్థుల నిద్రించేందుకు అవస్థలు పడుతున్నారన్న సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కొత్తవలస మండల లో కంటకాపల్లి గ్రామం వద్ద ఉన్న శారద కర్మాగారం యాజమాన్యంతో చర్చించి సి ఎస్ఆ ర్ నిధులతొ సుమారు 70 పరుపులను విద్యార్థులకు సోమవారం వితరణగా అందించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ అనుకోని సంఘటన పాఠశాలలో జరగటం తన మనసును కలిచి వేసిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు చేసేందుకు సమ్మతి తెలిపారని నేడు ఈ శారదా కర్మగారి యాజమాన్యం సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేయడం జరిగిందని రానున్న రోజులలో పాఠశాలకు కావలసిన వసతులను సమకూర్చేందుకు కృషి తెలిపారు శారదా కర్మాగార డీజీఎం హెచ్ఆర్ సన్యాసిరావు, మాట్లాడుతూ కర్మగార సిఎస్ఆర్ నిధుల్లో బడి ఇప్పటికే అనేక సహాయ సహకారాలు చుట్టుపక్కల ప్రాంతాల్లో పాఠశాలకు గ్రామాలకు అందించామని రానున్న రోజుల్లో మా సేవలు ఇంకా విస్తరిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి మాడి మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల వెంకటరమణ, చింతలపాలెం సర్పంచ్ మాకిన సీతారాం పాత్రుడు,శారదా కర్మగార హెచ్ఆర్ శంకర్రావు, కొత్తవలస మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ కొరకు అప్పారావు, పి రత్నాజీ, ఉపేంద్ర,గొంప దుర్గా రమేష్, మరియు తదితరులు పాల్గొన్నారు

## మలేరియా నియంత్రణ మన చేతుల్లోనే ఉంది





**మదనపల్లి రూరల్ 30/6/25**

మలేరియా నియంత్రణ మన చేతుల్లోనే ఉందని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మరియు సబ్ యూనిట్ అధికారి కళీలుల్ల్యాఖాన్ అన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ఆదేశాలమేరకు మదనపల్లి రూరల్ బొమ్మనిచెర్వు పి. హెచ్. సి. పరిధిలోని కొత్తపల్లి 2మరియు అంకిశెట్టిపల్లి గ్రామాలలో మలేరియా మాసోత్సవాలు ముగింపు సందర్బంగా ప్రజలకు, విద్యార్థుల కు మలేరియా జ్వరాల నియంత్రణ కు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుచు ప్రతీ శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించడం, రోజూ సాయంత్రం వేళ ఇళ్ల లో పచ్చి వేపాకు పొగ వేయడం, సాయంత్రం వేళ ఇళ్ల లో లైట్స్ వేసినపుడు తలుపులు, కిటికీలు ఒక అర గంట మూసివేయడం, దోమతేరలు వాడటం, కిటికీలకు మెష్ కొట్టించుకోవడం, ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, కాలువలలో చెత్త వేయకుండా చూసుకోవడం వంటి ఖర్చు లేనటువంటి జాగ్రత్తలు పాటించడం వల్ల దోమల పెరుగుదలను నియంత్రణ చేసి తద్వారా జ్వరాల వ్యాప్తిని కట్టడి చేయవచ్చాన్నారు. ఇందుకోసం ప్రజల భాగస్వామ్యం తప్పనిసరిగా అవసరం అన్నారు.జ్వరాలు వచ్చిన యెడల ప్రజలు ఆర్. ఎమ్. పి లు, ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా దగ్గరలోని హెల్త్ వెలనెస్ సెంటర్



లేదా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లేదా బొమ్మనిచెర్వు పి. హెచ్. సి కి వెళ్లాలని అన్నారు. డెంగీ, మలేరియా, వైరల్ జ్వరాలు మరియు టైఫాయిడ్ జ్వరాలకు సంబందించిన రక్త పరీక్షలు అన్ని ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా చేస్తారణి, వ్యాధి నిర్ధారణ ఐతే ఉచితంగా మందులు ఇవ్వడం తో పాటుగా వారి ఏరియా లలో దోమల పెరుగుదల నివారణ,నియంత్రణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్. పి. హెచ్. ఈ. ఓ శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీనివాసులు,హెచ్. ఎమ్. భారతి, సి హెచ్. ఓ లు చాందిని, ఉషారాణి, ఏ. ఎన్. ఎమ్ లు రెడ్డి సులోచన, సంధ్యారాణి, ఆశాకార్యకర్తలు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేములపల్లి రంగనాథ్ కు నివాళులు అర్పించిన విక్కుర్తి



**శివరామపురం:::జూన్ 30::ఎల్లో సింగం న్యూస్**

తెలుగుదేశం పార్టీ వీర అభిమాని వేములపల్లి రంగనాథ్ కు ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు నివాళులు అర్పించారు. ఇటీవల రంగనాథ్ ఆకస్మికంగా మరణించారు.విషయం తెలుసుకున్న విక్కుర్తి శ్రీనివాస్ మోపిదేవి మండలంలోని పెదప్రోలు పంచాయతీలో గల శివరామపురం ( కొత్తూరు ) లోని గృహంలో సోమవారం సాయంత్రం రంగనాథ్ సోదరుడు వేములపల్లి రఘునాథ్, కుమారుడు లిఖిత్ సాయి లను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.తొలుత రంగనాథ్ చిత్రపటానికి విక్కుర్తి శ్రీనివాస్ పూలమాలలతో నివాళులు అర్పించారు. రంగనాథ్ మృతి తీరని లోటని ఈ సందర్భంగా శ్రీనివాస్ అన్నారు.కార్యక్రమంలో వేములపల్లి శ్రీహరి, కిషోర్, మిలటరీ శ్రీను, ప్రముఖ జర్నలిస్టు బాల దుర్గా రామ ప్రసాద్, హొటల్ ప్రసాద్, కస్తూరి విజయ్ కుమార్, విక్కుర్తి రాంబాబు,న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, పులిగడ్డ చంద్ర, రేపల్లె ముసలయ్య,బర్మా బుజ్జీ,బొప్పన రమణ, ఎస్ పున్నయ్య చౌదరి లతో పాటు రంగనాథ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జగదీష్ బాబు పార్థవదేహనం నివాళు లర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు



**కుప్పం: జూన్ 30/(ఏలో సింగం)**

కొత్తయిండ్లు రామచంద్ర అన్న కుమారుడు జగదీష్ బాబు తుది శ్వాస విడిచిన సందర్భంగా బాధాకర హృదయంతో ఆయన పార్థవదేహానికి నివాళులు అర్పించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని మనసారా కోరుకుంటూ బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పం కడా పొలిటికల్ అడ్వైసరీ కమిటీ సభ్యులు డాక్టర్ సురేష్ బాబు ఎక్స్ ఎంపీపీ వెంకటేష్ కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు వెంకటరమణ బాబు కన్నన్ రాజారామ్ నాయకులు కదిరిప్ప ప్రమోద్ (పిటి) బాలాజీ సదా శివ హరీష్ సునీల్ కుమార్ తదితరులు.

## యిల్లు కాలిపోయి నిరస్రయులు అయిన వారికి అండగా అంబుల వైష్ణవి

**ఎల్లోసింగం న్యూస్ ప్రతినిధి**



ఏలూరు జిల్లా ముదినేపల్లి :::::: గ్యాస్ సిలిండర్ పేలి యిల్లు మొత్తం కాలిపోయి రోడ్డున పడిన కుటుంబానికి అండగా నేను ఉన్నాను అంటూ అంబుల వైష్ణవి ముందుకు వచ్చి సహాయం చేశారు,ముదినేపల్లి మండలం వనుదురు గ్రామానికి చెందిన అల్ల వీరుడు(80 ) సం రల వృదుడు తన యింట్లో గ్యాస్ సిలిండర్ పేలి యిల్లు మొత్తం పూర్తిగా కాలిపోయి నిరస్రయుడు గా మిగలగా విషయాన్ని తెలుసుకున్న అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి తక్షణ సహాయం కింద వెంటనే తండ్రి డాక్టర్ మనోజ్ చేతుల మీదుగా 5000 వెలు రూపాయలు నగదును నిత్యావసర సరుకుల అందించారు

# తడి పొడి చెత్తబుట్టలను ప్రతి ఒక్కరు వ్యాపార సముదాయాల వద్ద ఏర్పాటు చేసుకోవాలి పంచాయతీ కార్యదర్శి శైలజ

**- ఇప్పటికే షాపు యజమానులకు పలుమార్లు నోటీసులు,**

**- చెత్తబుట్టలు ఏర్పాటు చేయని షాపు యజమానులపై అపరాధం వసూలు చేసేందుకు సిద్ధమైనా పంచాయతీ సిబ్బంది,**




శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూన్ 30:-

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో తడి పొడి చెత్తబుట్టలు ఏర్పాటు చేయని షాపు యజమానులపై కఠినంగా వ్యవహరించేందుకు పంచాయతీ కార్యదర్శి సైలజ కార్యచరణ సిద్ధం చేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పారిశుధ్యం పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్న విషయం ప్రజలకు తెలిసినదే ప్రతిరోజు ఉదయం 6 గంటలకే ప్రభుత్వ అధికారులు గ్రామాలలో పారిశుధ్యం పై అవగాహన కల్పిస్తూ ముమ్మరంగా పారిశుధ్య పనులు కూడా నిర్వహిస్తున్నారు మరోపక్క దీనికి విరుద్ధంగా కొత్తవలస మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం చుట్టుపక్కలే ఉన్న షాపులు యజమానులు వ్యవహరించడం పంచాయతీ కార్యదర్శి మరియు పారిశుద్ధ్య కార్మికులకు తలనొప్పిగా మారింది ఎన్ని మార్లు ఎన్ని విధాలుగా చెప్పిన షాపు యజమానులు తడి పొడి చెత్త బుట్టలు ఏర్పాటు చేయకపోగా వ్యర్థాలను రోడ్డుపైన కుప్పలు తిప్పలుగా పడేయడం పారిశుద్ధ్య కార్మికులకు చెత్త సేకరణ పెను సవాలుగా మారుతుంది ప్రతిరోజు సుమారు కొత్తవలస మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో నాలుగు వాహనాలతో చెత్త సేకరణ చేపట్టిన ఏదో ప్రాంతంలో చెత్త నిలువలో ఉండిపోవడం ఫిర్యాదులు రావడం పరిపాటిగా మారుతుంది కానీ పంచాయతీ అధికారులకు ఎవరు సహకరించే ప్రయత్నం చేయకపోవడం తడి పొడి చెత్త బుట్టలను ఏ షాపు యజమానులు ఏర్పాటు చేయకపోవడంతో ఇకపై పంచాయతీ కార్యదర్శి శైలజ కఠినంగా వ్యవహరించేందుకు సిద్ధమవుతున్నారు ఇప్పటికే పలుమార్లు షాపు యజమానులకు తడిపడి చెత్త బుట్టలు ఏర్పాటు చేయాలని నోటీసులు ఇచ్చామని అవి పెడచెవిన పెట్టి రోడ్లపైన వ్యర్థాలు పడేవేస్తున్నారని ఇకపై షాపు యజమానులపై కఠినంగా వ్యవహరించి తడి పొడి చెత్త బుట్టలు ఏర్పాటు చేయని వారిపై అపరాధిస్తున్న విధించేందుకు ప్రత్యేక టీంను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు,

# బొబ్బిలి రోటరీ కి అవార్డుల పంట



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

గడచిన సంవత్సరం లో బొబ్బిలి రోటరీ క్లబ్ సమాజానికి అందించిన వివిధ రకాల సేవా కార్యక్ర మాలను అభినంది స్తూ ఆదివారం రోటరీ జిల్లా గవర్నర్ డాక్టర్ వెంకటేశ్వర రావు బొబ్బిలి రోటరీ క్లబ్ కి అవార్డులను ప్రకటించారు. ఈ అవార్డులను రోటరీ జిల్లా అధ్యక్షులు జె సి రాజు సోమావారం క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సింద్రీ శ్రీనివాసన్ ,ప్రవీణ్ కుమార్ లకు అందజేశారు. క్లబ్ బెస్ట్ కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్ కు అందించగా, క్లబ్ అధ్యక్షునిగా సింద్రీ శ్రీనివాసన్ కు .. విద్య, అక్షరాస్యత, పర్యావరణం, సామాజిక సేవ, యువజన సేవలు, రోగాల నియంత్రణ,తల్లి బిడ్డల ఆరోగ్యం, జిల్లా స్థాయి కార్యక్రమాలు, శిక్షణలు నిర్వహణ తదితర కార్యక్రమాల నిర్వహణకుమొత్తం 10 విభాగాల్లో అవార్డులు దక్కాయి. ఈ సందర్భంగా చైర్మన్ జె సి రాజు మాట్లాడుతూ సామాజిక సేవలే రోటరీ లక్ష్యం అని వాటిద్వారానే రోటరీ ప్రజల్లో గుర్తింపు పొందినదని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక కార్యదర్శి రామ కృష్ణ, ప్రెసిడెంట్ ఎలెక్ట్ శ్రీహరి, కార్యదర్శి ఎలెక్ట్ కె శివకాంత్ రోటరీ సభ్యులు పాల్గొన్నారు..

# గ్రామ సమస్యలపై దృష్టి పెట్టిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానీ

## వెంకటంపేట పంచాయతీలో దీర్ఘకాలికంగా ఉన్న డ్రైనేజ్ సమస్యను పరిశీలించిన ఎమ్మెల్యే





చంద్రగిరి జూన్ 30/ఎల్లో సింగం

సర్వసభ సమావేశంలో వెంకటంపేట పంచాయతీలోని డ్రైనేజ్ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన స్థానిక సర్పంచ్ స్పందించిన ఎమ్మెల్యే సర్వసభ్య సమావేశం ముగిసిన వెంటనే వెంకటంపేటకు వెళ్లి పరిశీలించారు మండల స్థాయి అధికారులతో కలసి పంచాయతీలోని డ్రైనేజ్ సమస్యను పరిశీలించిన ఎమ్మెల్యే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని డ్రైనేజ్ సమస్యను త్వరగా పరిష్కరించాలని అధికారులకు తెలిపిన ఎమ్మెల్యే వెంకటంపేట పంచాయతీలో నీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన స్థానికులు. త్వరితగతిన నీటి సరఫరా పైప్ లైన్లను ఏర్పాటు చేస్తామని ప్రజలకు తెలిపిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# జాగరంపల్లి గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద విత్తనాలు పంపిణీ

## కార్యక్రమం లో పాల్గొన్న జనసేన వీరమహిళ పండా వరలక్ష్మి, గ్రామస్థులు



రంపచోడవరం జూన్ 30 (ఎల్లో సింగం ప్రతినిధి):

మండలం ఐ.పోలవరం పంచాయతీ జాగరంపల్లి గ్రామం రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో గిరిజన రైతులకు వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ ఏడాది సకాలంలో వర్షాలు రావడంతో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ద్వారా అతి తక్కువ ధరకు విత్తనాలు పంపిణీ చెయ్యడం సంతోషంగా ఉందని జనసేన వీరమహిళ పండా వరలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమం లో యువనాయకుడు వినోద్ కుమార్, జనసేన కార్యకర్తలు కృష్ణవేణి, గ్రామస్థులు పాల్గొన్నారు

# 180 కేజీల గంజాయి పట్టివేత ఇద్దరు అరెస్ట్

# దేవీపట్నం మండలం వద్ద ఎక్సైజ్ అధికారుల తనిఖీ



దేవీపట్నం జూన్ 30( ఎల్లో సింగం ప్రతినిధి):

ఏపీ ఎక్సైజ్ శాఖ ప్రత్యేక టాస్క్ ఫోర్స్ (ఎస్ టీ ఎఫ్) అధికారులు భారీగా గంజాయి పట్టివేత చేశారు. గౌరవ డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్, ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్, ఆంధ్రప్రదేశ్, మంగళగిరి వారి ఆదేశాల మేరకు ఎస్టీఎఫ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ దేవదత్తు గారి నాయకత్వంలో నిర్వహించిన ఈ ఆపరేషన్ లో, 180 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

ఇందుకూరుపేట గ్రామ సమీపంలో రూట్ వాచ్ నిర్వహించిన ఎస్టీఎఫ్ ఇన్స్పెక్టర్ త్రినాథ్, రంపచోడవరం ఎక్సైజ్ సీఐ శ్రీధర్, ఎస్ఐ పైడేశ్వరరావు కలిసి సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఒక ఆటోలో అక్రమంగా గంజాయిని రవాణా చేస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.

**ఆటో సీజ్ - నిందితుల విచారణ**

ఆటోను తనిఖీ చేసిన అధికారులకు ప్యాకెట్లుగా ఉంచిన గంజాయి కనిపించడంతో, మొత్తం 180 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రవాణాకు ఉపయోగించిన ఆటోను కూడా సీజ్ చేశారు. పట్టుబడిన ఇద్దరు నిందితులను పోలీస్ కస్టడీలోకి తీసుకొని విచారణ జరుపుతున్నట్టు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ తెలిపారు. ఈ గంజాయి ఎక్కడి నుంచి వచ్చింది, ఎవరికి తరలించడమవుతోంది అనే కోణాల్లో విచారణ జరుగుతోందని, ఈ వ్యవహారంలో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అక్రమ గంజాయి రవాణాను అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ నిరంతరం ప్రత్యేక డ్రైవులు చేపడుతోందని వారు స్పష్టం చేశారు.

# 11వ క్లస్టర్ ఇన్చార్జిగా కన్నన్



కుప్పం : జూన్ 30/(ఎల్లో సింగం)

నియోజకవర్గం 11వ క్లస్టర్ ఇన్చార్జిగా కన్నన్ ను నియమిస్తున్నట్టు టిడిపి వర్గాలు తెలిపాయి. గత సార్వత్రిక ఎన్నికలలో 11వ క్లస్టర్ పరిధిలో పార్టీ బలోపేతానికి కన్నన్ చేసిన కృషిని గుర్తించిన అధిష్టానం తనను ఇన్చార్జిగా నియమించడం జరిగిందని స్థానిక టిడిపి నాయకులు తెలిపారు. కన్నన్ క్లస్టర్ గా నియమితులైన సందర్భంగా స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో అభినందనలు తెలిపారు. అనంతరం నూతన క్లస్టర్ ఇంచార్జ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నూతన పదవీ బాధ్యతలు అప్పగించిన పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుకు, ఇందుకు సహకరించిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు, ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావుకు, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నంకు, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా తనకు అప్పగించిన పదవీ బాధ్యతలలో భాగంగా స్థానిక టిడిపి నాయకులను సమన్వయం చేసుకొని, పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని తెలిపారు.

# పోలవరం నిర్వాసితుల సమస్యపై ప్రత్యేక శ్రద్ధ రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్

**- వెంకటాయపాలెం గ్రామ సమస్యపై ఆర్అండ్ఆర్ కమిషనర్‌ను కలిసి వినతి**

**- 41.15 కాంటూర్‌లో గ్రామాన్ని చేర్చేందుకు కమిషనర్ సానుకూల స్పందన**

**- పునరావాస కేంద్రాల ఏర్పాటు కోసం ఎమ్మెల్యే శిరీష, యువత నేతలు చొరవ**

**- ముంపు మండలాల ప్రజల సమస్యలు నా బాధలే: ఎమ్మెల్యే**

రంపచోడవరం జూన్ 30 (ఎల్లో సింగం ప్రతినిధి):

కూనవరం మండలం వెంకటాయపాలెం గ్రామస్తులు విజయవాడ కేంద్రంలో ఉన్నటువంటి పోలవరం ఆర్ అండ్ ఆర్ కమిషనర్ రామ్ సుందర్ రెడ్డి ఐఏఎస్ గారిని రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి గారు మరియు తెలుగు యువత అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి రంజిత్ గారు ఆధ్వర్యంలో కలవటం జరిగింది ఆర్ అండ్ ఆర్ కమిషనర్ గారికి దరఖాస్తు ఇస్తూ వెంకటాయపాలెం గ్రామం 2022 సంవత్సరం నోటిఫికేషన్ ఇవ్వటం జరిగింది దానికి సంబంధించి ఇప్పటివరకు రెండు సర్వేలు పూర్తి చేయడం జరిగింది సర్వేలు అయినట్లుగా వారికి సర్వే పత్రాలు కూడా ఇవ్వటం జరిగింది కానీ రెండుసార్లు సర్వే పూర్తి చేసుకొని కూడా ఇప్పటివరకు మిగిలినటువంటి సర్వేలను పూర్తి చేయకపోవటానికి గల కారణం ఏమిటి ఈ గ్రామాన్ని కూడా 41.15కాంటూరులో కలిపి ఈ గ్రామానికి కూడా ఆర్ అండ్ ఆర్ మరియు పునరావాస ప్యాకేజీని ఇప్పించాలని పోలవరం కమిషనర్ గారిని అడుగుతూ అదేవిధంగా రానున్నటువంటి రోజులు ముంపు మండలాల్లో గోదావరి వరద ముంపు వలన ప్రజలు వరదల్లో అనేకమైనటువంటి ఇబ్బందులు పడేటటువంటి పరిస్థితి వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని వీలయినంత త్వరగా ఈ సమస్యకు పరిష్కార మార్గాలు చూపించాలని అదేవిధంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముంపు మండల ప్రజలు రాష్ట్ర ప్రయోజనాల కోసం సర్వం కోల్పోతున్నటువంటి నా ముంపు మండల ప్రజల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆర్ అండ్ ఆర్ మరియు పునరావాసకేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ ఆర్ కమిషనర్ గారిని కోరడం జరిగింది. దానికి ఆర్ అండ్ ఆర్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత త్వరగా ఈ యొక్క గ్రామాన్ని పార్టీ 41.15 కాంటూరులో కలుపుతామని మిగిలినటువంటి సర్వేలను కూడా పూర్తి చేస్తామని దీనికి సంబంధించి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని తెలియజేయడం జరిగింది. మా గ్రామంలో పోలవరం సమస్యతో ఉంది అనే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి గారికి మరియు తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మట్టం భాస్కర్ గారికి తెలియజేస్తే ఈ సమస్య పరిష్కారం ఎక్కడెక్కడ దొరకదు దీనికి సంబంధించినటువంటి విజయవాడలో ఉన్నటువంటి పోలవరం మా గ్రామంలో పోలవరం సమస్యతో ఉంది అనే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి గారికి మరియు తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మట్టం భాస్కర్ గారికి తెలియజేస్తే ఈ సమస్య పరిష్కారం ఎక్కడెక్కడ దొరకదు దీనికి సంబంధించినటువంటి విజయవాడలో ఉన్నటువంటి పోలవరం ఆర్అండ్ఆర్ కమిషనర్ గారిని కలిస్తేనే సమస్యకు పరిష్కార మార్గం దొరుకుతది అని తెలియజేస్తూ సోమవారం నాడు విజయవాడ రావాలని తెలియజేయడం జరిగింది దానికి మా గ్రామం తరపునుంచి కొంతమంది గ్రామస్తులు విజయవాడ వెళ్లడం జరిగింది మమ్మల్ని విజయవాడలో ప్రత్యేకంగా ఆర్ అండ్ ఆర్ కమిషనర్ గారి దగ్గరికి తీసుకొని వెళ్లి మా యొక్క సమస్యను ఆర్ అండ్ ఆర్



కమిషనర్ గారికి వివరించి ఈ యొక్క సమస్యకు పరిష్కారం మార్గాన్ని చూపించి మా గ్రామం పై ఇంతటి ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ చొరవ చూపించినటువంటి నియోజకవర్గం ఎమ్మెల్యే శిరీష దేవి గారికి మరియు తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మట్టం భాస్కర్ గారికి ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు ముంపు మండలాల ప్రజలు సమస్యలు ఏవైనా ఉన్నట్లయితే వాటిని నా దృష్టికి తీసుకొని వస్తే వీలైనంత త్వరగా వాటికి పరిష్కార మార్గాన్ని చూపిస్తాం సమస్యను పరిష్కార దిశగా తీసుకుపోతామని ముంపు మండలాల ప్రజల సమస్యలు నా సమస్యగా తీసుకొని దాన్ని పరిష్కార మార్గాన్ని వెతుకుతానని తెలియజేసినటువంటి రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి గారికి ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్ సోడే రమేష్ మడకం ముత్యం సోడే వీరయ్య సయ్యద్ అమీర్ తదితరులు పాల్గొన్నారు

## మోదుకూరు దోషులను వెంటనే శిక్షించాలి - పర్రె కోటయ్య



(జూన్ 30, బాపట్ల, ఎల్లో సింగం ప్రతినిధి )

చుండూరు మండలం మోదుకూరు గ్రామంలో దళిత యువకుడు అంబేద్కర్ హత్యాయత్నం ఘటనలో దోషులపై పోలీసుల ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.సోమవారం బాపట్ల జిల్లా పార్టీ కార్యాలయంలో జై భీమ్రావు భారత పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటయ్య మాట్లాడుతూ దళిత యువకుడు పై దాడి చేసిన రఘునాథరెడ్డి శివారెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన రేపల్లె డిఎస్పి కి ధన్యవాదాలు తెలియజేశారు. కేసును త్వరితగతిన విచారణ జరిపి దోషులను వెంటనే శిక్షించాలని కోటయ్య డిమాండ్ చేశారు.

## ఇప్పటికైనా మున్సిపల్ కార్పొరేషన్, ప్రభుత్వం స్పందించాలి వేముల జ్యెపాల్

విజయవాడ, ఎల్లో సింగం ప్రతినిధి



మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నిరసన దీక్ష చేపట్టి నేటికీ 52 రోజులు గడుస్తున్నా.. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించేందుకు ముందుకు రావటం లేదని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నగర ఉపాధ్యక్షుడు వేముల జ్యెపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేముల జ్యెపాల్ విలేకరులతో మాట్లాడుతూ విజయవాడలో సిడి మీద ఆఫీస్ కి ముట్టడిలో కార్యక్రమంలో సి డి ఎం ఏ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. జేఏసీగా పిలుపుగా ఇచ్చినటువంటి ప్రకారంలో 29 నుండి స్ట్రీట్ లైట్ పూర్తిస్థాయిలో బంద్, చేయబడుతుంది చెప్పడం జరిగింది. అదేవిధంగా 30వ తారీకు నుండి పూర్తిస్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితి వస్తుందని చెప్పడం జరిగింది. మరి ఈ రోజున రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా విజయవాడలో ఏలూరు రోడ్డు మొదలుకొని చుట్టుగుంట, రామవర్పుడు రింగు, మాచవరం, గుణదల ఇతర ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్లు ఆఫ్ చేయడం జరిగిందన్నారు.

## మోడీ ఫాసిస్ట్ విధానాలు దేశ సంపద సృష్టికర్తలకు పెను విఘాతం

**- కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి**

**- జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి ఏఐటీయూసీ**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం ఎల్లో సింగం సోమవారం జూన్ ముప్పై

ఏఐటీయూసీ కార్యాలయం నందు విలేఖరుల సమావేశంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, రాధాకృష్ణలు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నయా ఫాసిస్టు విధానాల ద్వారా దేశంలోని కార్మిక వర్గం తీవ్రంగా ఇబ్బంది పడుతుందని ఎఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, రాధాకృష్ణలు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోట్లుగా కుదించి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వాలు వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. దేశంలో ప్రస్తుతం ఉన్న ధరల రీత్యా ఒక్కో కుటుంబానికి జరుగుబాటు కావడానికి కనీసం 35 వేల రూపాయలు అవుతుందని సుప్రీంకోర్టు చెప్పిన నేపథ్యంలో కనీస వేతనాన్ని 35 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతుల్లో పనిచేస్తున్న కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయకుండా




ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని తద్వారా కార్మిక వర్గానికి భృతి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో జూలై 9న కేంద్ర కార్మిక సంఘాలు మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వారు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కాగా సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ జూలై ఆరవ తేదీన ఎక్కడికక్కడ మోటార్ బైక్ ర్యాలీలు నిర్వహించి సమ్మె ఉద్దేశాన్ని ప్రచారం చేయాలని గ్రామీణ వ్యవసాయ కార్మికుల మొదలుకొని ప్రతి ఒక్కరూ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు,నాగేంద్రబాబు , ఎన్ డి రవి, కేవై రాజా, ఎన్ శివ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశ చరిత్రలో పొగాకు పంటను ప్రభుత్వం కొనుగోలు చేయటం చారిత్రాత్మకం - జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

(జూన్ 30 ఇంకొల్లు ఎల్లో సింగం ప్రతినిధి )



సోమవారం ఇంకొల్లులో బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు గొట్టిపాటి రవికుమార్, కొలుసు పార్థసారధి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు లతో కలసి జిల్లా కలెక్టర్ వెంకట మురళి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకట మురళి మాట్లాడుతూ...దేశ చరిత్రలో పొగాకు పంటను ప్రభుత్వం కొనుగోలు చేయటం చారిత్రాత్మకం అని తెలిపారు.రైతుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మనసుతో బ్లాక్ బర్లీ పొగాకును కొనుగోలు చేస్తుందని ప్రతి రైతు పండించిన చివరి ఆకు వరకు కూడా పొగాకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది అని రైతులకు భరోసానిచ్చారు.రైతుల సెల్ ఫోన్ కు మెసేజ్ వచ్చిన తర్వాత మాత్రమే కొనుగోలు కేంద్రాలకి పొగాకును తెచ్చుకోవాలని మెసేజ్ రాకపోతే కొనుగోలు కేంద్రాల వద్దకు పొగాకు తీసుకొని రావద్దు రైతులకు సలహా ఇచ్చారు.జిల్లాలో 340 టన్నుల పొగాకును ప్రభుత్వం ఇప్పటి వరకు కొనుగోలు చేసిందని మార్క్ ఫెడ్ ద్వారా ప్రతిరోజు 30 టన్నుల పొగాకు కొనుగోలు చేస్తుందని ఈ సందర్భంగా మాట్లాడారు అంతేకాకుండా ఇంకా కొనుగోలు కేంద్రాలను పెంచే ప్రయత్నం చేస్తున్నామని, ప్రస్తుతం పొగాకు కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమవుతున్నాయని తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించిన చంద్రగిరి ఎమ్మెల్యే

**- గ్రామస్థాయిలో వర్గ రాజకీయాలు వదిలేయండి**

**- ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి, పులివర్తి నాని**



**తిరుపతి రూరల్ జూన్ 30/ఎల్లో సింగం**

తిరుపతి రూరల్ మండలం టిడిపి పార్టీ కార్యాలయంలో చంద్రగిరి నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించిన ఎంఎల్ఏ పులివర్తి నాని కూటమి ప్రభుత్వంలో సుపరిపాలనుకు తొలి అడుగు ఇంటి ఇంటికి మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నాం కార్యక్రమానికి నియోజక వర్గంలోనీ ఆరు మండలాల అధ్యక్షులు క్లస్టర్ బూతు ఇన్చార్జులు కార్యకర్తలు కూటమి ప్రభుత్వ పాలనలో సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధిని గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో చేసిన అరాచకాలు దౌర్జన్యాలు ప్రజలకు వివరించాలి

ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త విధిగా తీసుకోవాలి కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సరకాలంలో ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు నియోజకవర్గ టిడిపి మండల అధ్యక్షులు

నియోజకవర్గస్థాయి వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ క్లస్టర్ బూతు ఇన్చార్జులు పార్టీ కార్యక్రమాలు బాధ్యతగా నిర్వహించాలి నేను మీ కుటుంబసభ్యుడిని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటా నియోజకవర్గ వ్యాప్తంగా 934 అభివృద్ధి పనులను 651 కోట్లు రూపాయలతో చేపట్టాం

అభివృద్ధి అంటే బెంచీలు వేయడం అక్రమ సంపాదనతో ఓటర్లకు తాయిలాలు ఇవ్వడం కాదు కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలు దాదాపు పూర్తయింది

ముఖ్యమంత్రి ఆదేశానుసారం రేపునేల 2 వ తేదీ నుండి ఇంటింటికి మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నాం

గ్రామస్థాయిలో ప్రతి ఒక్క నాయకుడు సహకరించాలి అప్పుడే మన ఈ కార్యక్రమం విజయవంతమవుతుంది కార్యకర్తలతో నేను మమేకమవుతా తెలిసో తెలియకో నేను పొరబాట్లు చేసి ఉంటే నన్ను మన్నించాలి

గ్రామస్థాయిలో గ్రూపు రాజకీయాలు మానేయాలి ప్రతి ఒక్క కార్యకర్త టిటిపి పార్టీకి పనిచేయాల్సిందే

మీ గ్రామాలలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను దాదాపు పూర్తి చేశారు ఎంఎల్ఏ డ్రైనేజీ వ్యవస్థను త్వరలో పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకుంటున్నాం

మామిడి రైతులను ఆదుకొనే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొంది ఇకపై మామిడి రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా దీర్ఘకాలిక సమస్యలు గోవింద దామం రోడ్లు వెడల్పు ను త్వరలో పూర్తి చేస్తాం గత ఎమ్మెల్యే భాస్కర్ రెడ్డి సొంత పంచాయతీలో అండర్ డ్రైనేజీ పనులు సుమారు 13 కోట్ల రూపాయలతో ప్రతి పాదనలు పంపాం. త్వరలో పూర్తి చేస్తాం గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో రాష్ట్రాన్ని అస్తవ్యస్తము చేశారు ముఖ్యంగా చంద్రగిరి నియోజకవర్గంలోని సహజ వనరులను ఎలా దోచుకున్నారో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు

కార్యకర్తలు అందరం కలసి కట్టుగా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

చంద్రగిరి నియోజకవర్గానికి 30 సంవత్సరాల తర్వాత టిడిపి అభ్యర్థి అయిన నన్ను గెలిపించి చంద్రబాబు నాయుడు కానుకగా ఇచ్చారు

మీ కష్టసుఖాల్లో కుటుంబ సభ్యుడిగా తోడై ఉంటా మీ రుణం తీర్చుకుంటాను అన్నారు చంద్రగిరి ఎమ్మెల్యే

# భవిష్యత్ తరాలకు మైలురాయి అంబేద్కర్-బాలయోగి స్మారక భవన్





**ఏలూరుజూన్ 30/ఎల్లో సింగం**

30-6-2025 ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం కైకలూరు లో " అంబేద్కర్ - జి.యమ్.సి బాలయోగి " భవన్ నిర్మాణం ని పరిశీలించిన ఏలూరు పార్లమెంటు సభ్యులు శ్రీ పుట్టా మహేష్ కుమార్ గారు,మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు గారు, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి పూల రామచంద్రరావు(రాజీ), తెలుగుదేశం పార్టీ నాయకులు బి.కె.యమ్ నాని,వీరాబత్తిన సుధ,చాబత్తిన విజయ్,పళ్ళెం తాతారావు, పళ్ళెం ఏడుకొండలు,కురెళ్ళ ఇస్సాకు,పాముల జోసఫ్ తంబి,వినోద్ రావు పట్టణ టిడిపి అధ్యక్షులు పడమట వాసు,ప్రధాన కార్యదర్శి రసూల్ ఖాన్, తులసి పూర్ణ,వాసిపల్లి రమేష్ దళిత నాయకులు,పాస్టర్ లు అర్జా యోహాను,గుండాల జాషువా జ్యోతి,రవి, సుదర్శన్ రావు తదితరులు పాల్గొన్నారు.అనంతరం క్రైస్తవ మత పెద్దలు ప్రార్థనలు నిర్వహించారు.

# జాతీయ హరిత ట్రిబ్యూనల్ ఆదేశాలు గాలికి

# గ్యాప్ లేకుండా అక్రమ ఇసుక రవాణా

**ప్రభుత్వ నిబంధనలకు తూట్లు - 30 అడుగుల మేర ఇసుక తవ్వకాలు - తోడేస్తున్న ఇసుకాసురులు**

**(జూన్ 30 బాపట్ల జిల్లా, ఎల్లో సింగం ప్రతినిధి )**



జిల్లాలో ఇసుకాసురుల ఆగడాలకు అంతే లేకుండా పోతోంది. ఇష్టం వచ్చినట్లు ప్రకృతి వనరులను కొల్లగొడుతున్నారు.

ఇసుక రేవుల్లో ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు.

పర్యవేక్షించాల్సిన గనుల శాఖాధికారులు మాత్రం ఉన్నతాధికారుల సమీక్షల్లో తప్ప క్షేత్రంలో ఎక్కడా కనిపించడంలేదు.

ఉచిత ఇసుక మాటున ప్రజాప్రతినిధులే భారీగా దందా నడిపిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అటువైపు కన్నెత్తి చూడని అధికారులు

జాతీయ హరిత ట్రిబ్యూనల్ ఆదేశాల ప్రకారం అక్టోబరు 15 వరకు ఇసుక తవ్వకాలు నిషేధమైనా యంత్రాలతో యథేచ్ఛగా రాత్రిళ్లు తవ్వకాలు జరుగుతున్నాయి.

పర్యవేక్షించాల్సిన మైనింగ్, రెవెన్యూ, పోలీసు, పంచాయతీ అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి అటువైపు కన్నెత్తి చూడట్లేదు.

గనుల శాఖ అనుమతుల ప్రకారం నిర్దేశించిన ప్రాంతాల్లో మీటరు లోతు మాత్రమే ఇసుక తోడుకోవాలి.కానీ ఎక్కడా నిబంధనలు పాటించలేదు.

యంత్రాలతో తవ్వకాలు చేసి నిర్దేశించిన ప్రాంతాల్లోనే కాకుండా మొత్తం మాదే అన్నట్లు ఇష్టం వచ్చినట్లు 15 నుంచి 30 అడుగుల లోతుకు తవ్వుతూ భారీ గుంతలు పెట్టారు.

ఇసుక తవ్వకాలు జరపడం వల్ల నదీ పరివాహక ప్రాంతంలో వ్యవసాయం దెబ్బతినడంతో పాటు, పర్యావరణ సమతుల్యానికి విఘాతం కలుగుతోంది.

ఎక్కువ లోతులో తవ్వకాలు జరపడంతో భూగర్భ జలాలు అడుగంటి పోయి వ్యవసాయంతో పాటు తాగునీటికీ ఇబ్బందిగా మారింది.



భూమిలో 3-4 మీటర్ల లోతువరకు ఇసుక తవ్వుతున్నారు. ఒక్కొక్క లారీలో 35 నుండి 40 టన్నుల వరకు ఇసుక లోడు చేస్తూ.. రోజు కొన్ని వేల టన్నుల ఇసుకను లారీలు, ట్రాక్టర్లతో దోచుకుంటున్నారు.వర్షాకాలం కావడంతో అవసరాల కోసం జిల్లాలో రేపల్లె, బాపట్ల వేటపాలెం, పందిళ్ళపల్లి లలోవేల టన్నుల్లో ఇసుకను స్టాక్ పాయింట్లలో నిల్వ చేయ సాగారు. కొండల్ని తలపించేలా కుప్పలు పోసి సొమ్ము చేసుకుంటున్నారు.

# జాతీయ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్

**రోగులకుఎనలేని సేవలు అందించే వారికి కృతజ్ఞతలు హ్యాపీ డాక్టర్స్ డే హాస్పిటల్ ఛైర్మన్**



**నందిగామ ఎల్లో సింగం**

ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య వారు దేవినేని వెంకటరమణ ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ వేపూరు నాగేశ్వరరావు జాతీయ వైద్యుల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసారు ఈ సందర్భంగా హాస్పిటల్ ఛైర్మన్ మాట్లాడుతూ భారతదేశంలో డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జయంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను వర్ణిస్తూ . ఆయన పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రముఖ వైద్యుడు రాజకీయవేత్త. వైద్యుల సేవలను గుర్తించి, గౌరవించడం.

వైద్యులు ప్రజల ఆరోగ్యం కోసం చేసే కృషిని గుర్తుచేసుకోవడం.వైద్య వృత్తి యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం.వైద్యులు రోగుల మధ్య సంబంధాన్ని వైద్యులు ప్రజల ఆరోగ్యం కోసం చేసే కృషిని గుర్తుచేసుకోవడం.వైద్య వృత్తి యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం.వైద్యులు రోగుల మధ్య సంబంధాన్ని బలోపేతం చేసిన వేక్తిడాక్టర్ బిధాన్ చంద్ర రాయ్‌డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ 1882 జూలై 1న జన్మించి, 1962 జూలై 1న మరణించారు. ఆయన పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రముఖ వైద్యుడు రాజకీయవేత్త. భారతదేశంలో వైద్య రంగానికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా, ఆయన జయంతిని జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటారు. మునుముందుగా డాక్టర్స్ కి అభినందనలు తెలియజేసిన హాస్పిటల్ ఛైర్మన్ వేపూరు నాగేశ్వరరావు

# వైభవంగా సాక్షాత్కార వైభవోత్సవాలు ప్రారంభం

**తిరుపతి, 2025, జూన్ 30.ఎల్లో సింగం**

శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో సాక్షాత్కార వైభవోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు మూడు రోజుల పాటు జరుగనున్నాయి. ఇందులో భాగంగా సోమవారం ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 11 నుండి 12 గంటల వరకు ఆలయ ముఖ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు ఊంజల్ సేవ చేపట్టారు. రాత్రి 7 గంటలకు పెద్దశేష వాహనంపై స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు.అదేవిధంగా జూలై 01న మంగళవారం హనుమంత వాహనంపై, జూలై 02న బుధవారం గరుడ వాహనంపై స్వామివారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు.



**జూలై 03న పార్వేట ఉత్సవం**

జూలై 03వ తేదీన గురువారం ఉదయం తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన, శాత్తుమొర, అనంతరం ఉదయం 07 - 11 గం.ల వరకు ఉత్సవ మూర్తులు పార్వేట మండపానికి వేంచేపు



చేస్తారు. ఉదయం 11 %-% 02 గం.ల మధ్య పార్వేట ఉత్సవం జరుగనుంది. ఈ సందర్భంగా ఆస్థానం, వైదిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, ఏఈవో శ్రీ గోపినాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మేము సైతం టీం లీడర్ మొవ్వా ఫణింద్ర జన్మదిన సందర్భంగా నిరుపేదకి సరుకుల సహాయం

**ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి**

: ఈరోజు మొవ్వ ఫణీంద్ర మేము సైతం టీం లీడర్ పుట్టినరోజు సందర్భంగా ముదినేపల్లి లోనీ అంబేద్కర్ కాలనీలో నివాసముంటు గత కొంత కాలం నుంచి అనారోగ్య సమస్యతో బాధపడుతూ కనీసం నడవలేని తన పనులు కూడా తాను చేసుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్నటువంటి బొజ్జ రాఘవమ్మ వారి మనవడు సుందర్ రావు రోజులుగడవక ఇబ్బంది పడుతున్న విషయం విషయం అక్కడ ఉన్నటువంటి అంబేద్కర్ కాలనీకి చెందినటువంటి వారి ద్వారా తెలుసుకున్న టువంటి మేము సైతం టీం వారి కుటుంబ సభ్యులకు మా వంతు సహాయంగా ఒక నెల రోజులకి సరిపడా సరుకులు మరియు ఒక రైస్ బ్యాగ్ కొంత ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి వారు మొవ్వ ఫణీంద్ర ఆర్థిక సహకారంతో వీరి కుటుంబానికి సరుకులు ఇవ్వడం జరిగినది మరియు ముదినేపల్లి సర్పంచ్ భర్త నిమ్మగడ్డ బిక్షాలు (వైఎస్ఆర్సిపి నాయకులు ), దాకరం సర్పంచ్ జాస్తి రాజా (టిడిపి నాయకులు ) మరియు మేము సైతం టీం సహకారంతో వీరి కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం అందించడం జరిగినది మరియు రానున్న రోజుల్లో మేమున్నాం అని భరోసాని కల్పిచారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి సభ్యులు బాపట్ల సుధీర్ , డొక్కు మాల సందీప్ కుమార్ , మొవ్వ ఫణీంద్ర మరియు హైకోర్టు అడ్వకేట్ గుడిపూడి ఇస్రాయిల్ రాజు ఎక్స్ జడ్పిటిసి భూపతి రవీంద్ర ,పాగోలు విజయ సాగర్,బందుల విజయ సాగర్, సత్యవోలు గణేష్, నాగదాసి విజయ్ , కోటే లక్ష్మను.పొడపాటి సుధీర్, దాసరి ప్రకాష్ , పరిసిపోగు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. వీరి కుటుంబానికి ఎవరైనా మీ ద్వారా మీ వంతు సహాయం చేయదాల్చుకుంటే వారి ఫోన్నెంబరు అందుబాటులో లేనందువలన వారి అడ్రస్సును తెలియపరుస్తున్నామని గుడివాడ టు బంటుమిల్లి రోడ్డు అంబేద్కర్ కాలనీ ఫస్ట్ రోడ్ ముదినేపల్లి అని మీ వంతు సహాయం చేయాలనుకున్న చో




స్వయముగా భాదితుల ఇంటికి నేరుగా వచ్చి తమవంతు సహాయం అందించవచ్చు అని మొవ్వ ఫణీంద్ర ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా తెలియచేసారు

# ముదినేపల్లి మండలంలో పలు పాఠశాలలు విలీనం చేయొద్దని వినతి పత్రం ఇచ్చిన ఎం.పీ.పీ.,, జెడ్పి.టి.సి

**ఏలూరు ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి**

ముదినేపల్లి మండలంలో పలు పాఠశాలలు విలీనం చేయొద్దని వినతి పత్రం ఇచ్చిన ఎం.పీ.పీ.,, జెడ్పి.టి.సి పాఠశాలలు విలీనం చేయొద్దని విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు ఇబ్బందులు పడతారని ఈ రోజు ఏలూరు కలెక్టరేట్ లోని గోదావరి సమావేశం మందిరంలో కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలం లోని..యుపి పాఠశాలలు డీ గ్రేడ్ చేయడంతో పేద విద్యార్థులు దూరభారంతో వారి కష్టాలను.. గౌరవ కలెక్టర్ కె.వెట్రిసెల్వి కి తెలుపుతున్న.. ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు(ఏం.పి.పి)రామిశెట్టి సత్యనారాయణ , జెడ్పిటిసి సభ్యురాలు ఈడే వెంకటేశరమ్మ నూతన బడుల వ్యవస్థలో పాఠశాలల విలీనంతో విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారు అని. మండలంలో 11 యుపి పాఠశాలలకు రెండు హైస్కూళ్లుగా అప్గ్రేడ్ చేసి తొమ్మిది యుపి పాఠశాలలను దూరంలో ఉన్న హైస్కూళ్లల్లో విలీనం చేశారు. అని దీంతో ఆ పాఠశాలల్లో విద్యార్థులు చాలా దూరంలో ఉన్న హై స్కూళ్లకు వెళ్లి చదువుకోవాలంటే చాలా కష్టాలు పడాల్సి వస్తుంది.అన్నారు.. కనీసం మండల పరిషత్ అధ్యక్షులు కి కానీ జడ్పి.టి.సి. సభ్యురాలు గాని కనీస సమాచారం, ప్రోటోకాల్ అధికారులు పాటించడం లేదు అని... తక్షణమే చర్యలు తీసుకోవాలని.. పిర్యాదు చేసారు అలాగే మండలంలోని యుపి పాఠశాలలన్నీ బేసిక్ ఎ ప్రైమరీ పాఠశాలలుగా మారి 6, 7, 8 తరగతులు రద్దు కావడంతో ఎ ఆ పాఠశాలల విద్యార్థులు 5, 7, 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎ హైస్కూల్స్కు వెళ్లి చదువుకోవాలంటే చాలా అవస్థలు పడాల్సి వస్తుంది. మండలంలో చేవూరు, కాకరవాడ, కోడూరు, దాకరం, చినకామనపూడి, కొరగుంటపాలెం, వణుదుర్రు, దేవపూడి, వాడవల్లి ఎ యుపి పాఠశాలలు డీ గ్రేడ్ రావడంతో ఆయా పాఠశాలల్లో ఒకటి నుంచి ఐదు తరగతులు మాత్రమే ఉన్నాయి. ఇప్పటివరకు పాఠశాలల్లో 6, 7, 8 తరగతులు చదివిన విద్యార్థులు దూరంలో ఉన్న ప్రభుత్వ ఎ హైస్కూళ్లు, ప్రయివేట్ పాఠశాలల్లో పై తరగతుల్లో చేరేందుకు ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడింది. పై తొమ్మిది యుపి పాఠశాలలకు చెందిన 179 మంది విద్యార్థులు దూర ప్రాంతాల్లో ఉన్న హై స్కూళ్లకు వెళ్లాల్సిన పరిస్థితి కోడూరు, కొరగుంటపాలెం, దేవపూడి, ఏర్పడింది. ముఖ్యంగా వణుదుర్రు పాఠశాలలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పై నాలుగు పాఠశాలల విద్యార్థులు 6, 8, 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న హై స్కూళ్లకు వెళ్లి చదువుకోవాల్సిన






పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం అడ్డగోలు నిబంధనల పేరుతో పాఠశాలలను విలీనం చేయడంతో పేద విద్యార్థులకు దూరాభారం ఎ పెరిగి కష్టాలు మొదలయ్యాయి. ఇలా మండలంలోని అన్ని యుపి స్కూళ్లను హైస్కూల్లో విలీనం చేయడంతో పేద విద్యార్థులు దూరభారంతో కష్టాలు పడుతున్నారు. అధికారులకు విచారణ చేసి పాఠశాలలు కొనసాగించి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ముదిరాజ్ విభాగం అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్, రాష్ట్ర హౌసింగ్ బోర్డు మాజీ డైరెక్టర్ గంటా సంధ్య సీనియర్ నాయకులు ఈడే వెంకటేశ్వరావు,మరియు రద్దయిన అన్నిపాఠశాలల పరిధిలో ని గ్రామ సర్పంచులు ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కావలి సోషల్ రిఫార్మర్స్ ఆధ్వర్యంలో సమావేశం




**కావలి: జూన్ 30/(ఏలో సింగం)**

కావలి సోషల్ రిఫార్మర్స్ ఆధ్వర్యంలో కావలి పట్టణం కృష్ణం రాజేశ్వరమ్మ టౌన్ హాల్ నందు సోమవారం ప్రభుత్వ రిజిస్టర్ అయిన స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో వివిధ అంశాలపై చర్చ జరిగింది. సామాజిక, పర్యావరణ, విద్య, ఆరోగ్యం, పేదరిక నిర్మూలన, ప్రకృతి వైపరీత్యాల సహాయం వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించుటకు చర్చించుకోవడం జరిగింది. అంతేకాకుండా ప్రభుత్వ రిజిస్ట్రేషన్ అయినటువంటి స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు ఎన్జీవో కాలనీ ఏర్పాటు చేయాలని అదేవిధంగా కావలి సోషల్ రిఫార్మర్స్ కు కార్యాలయం ఏర్పాటు చేయుటకు సంబంధిత అధికారులు మరియు ఎమ్మెల్యే ను కలిసి చర్చలు జరపాలని అందరూ తీర్మానం చేశారు. పై సమావేశంలో ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్ బీ, ది పూర్ పీపుల్స్ వాలెంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ చేవూరు చిన్న, రహీం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మొహమ్మద్ అబ్దుల్ అలీం,పరివర్తన సేవా సంస్థ చైర్మన్ ఎండీ.ఎఫ్. రహమాన్, టి.వి.ఎస్. మెమోరియల్ ట్రస్ట్ ఫౌండర్ తోట వెంకటేశ్వర్లు, గుడ్ మేన్స్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ సోమిశెట్టి బ్రహ్మయ్య, విజయభారత్ ట్రస్ట్ ఫౌండర్ కిరణ్, వి సేవా ఫౌండేషన్ చైర్మన్ వినయ్ కుమార్, కలాం ట్రస్ట్ ఫౌండర్ సాయి తేజ, గుడ్ హార్ట్ ఫౌండేషన్ ఫౌండర్ సాయి కుమార్, మీ కోసం సేవా సంస్థ ఫౌండర్ రాయపాటి దిలీప్ కుమార్, మార్గదర్శి ఆర్గనైజేషన్ ఫౌండర్ రామయ్య పాల్గొన్నారు.

# మూలాపేట బాలిక ఉన్నత పాఠశాలలో ఆధునీకరణ పనులను శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేష్

**- మూలపేట బాలిక ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించిన మంత్రి నారాయణ**

**- పాఠశాల ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం ఏర్పాటు**

**- తరగతి గదులు, పిల్లల సంఖ్య పై ఆరా తీసిన మంత్రి**

**- 54 ప్రభుత్వ పాఠశాలలో నాలుగేళ్లలో వి ఆర్ సి తరహాలో సిద్ధం చేస్తాం**

నెల్లూరు జూన్ 30.ఎల్లో సింగం





వచ్చే నెల 7వ తేదీన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా మూలపేట ఆధునీకరణ పనులకు శంకుస్థాపన జరుగుతుందని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరంలోని మూలపేటలో ఉన్నటువంటి బాలిక ఉన్నత పాఠశాల ఆధునీకరణ పనులను రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆకస్మికంగా పరిశీలించారు.. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, తరగతి గదులు, పిల్లల సంఖ్య పై అడిగి వివరాలు తీసుకున్నారు.. ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు.. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.. ఘనమైన చరిత్ర కలిగినటువంటి వీఆర్సీ పాఠశాలను గత వైసిపి ప్రభుత్వం మూసేసిందని మండిపడ్డారు.. అయితే తమ ప్రభుత్వం వచ్చాక వీఆర్సీని పాఠశాలను పునః ప్రారంభించామని తెలిపారు.. ఎన్సిసి గ్రూప్, నారాయణ గ్రూప్ పర్యవేక్షణలో అధునీకరణ పనులు శరవేగంగా జరిగాయని ఆయన వెల్లడించారు.. అంతర్జాతీయ ప్రమాణాలతో స్కూల్ను అద్భుతంగా తీర్చిదిద్దిన తన పిల్లలకి, ఎన్సిసి సిబ్బందికి అయన అభినందనలు తెలిపారు. అయితే వీఆర్సీకి నారాయణ విద్యాసంస్థల నుంచి అకాడమిక్ సపోర్ట్ ఇస్తామన్నారు.. 7వ తేదీన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు.. అదేవిధంగా మూలపేట స్కూల్ పనులను కూడా లోకేష్ గారు శంకుస్థాపన చేస్తారని వివరించారు.. 1050 మంది పిల్లలకు విద్యాభ్యాసం చేసేలా ఆధునికరిస్తామన్నారు.. సిటీలో ఉన్నటువంటి సుమారు 54 ప్రభుత్వ పాఠశాలలో నాలుగేళ్లలో వి ఆర్ సి తరహాలో సిద్ధం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.. 14 పాఠశాలలను దాతల సహకారంతో ఏడాదిలోపు పూర్తి చేస్తామని తెలిపారు... అనంతరం డి ఎస్ ఆర్ కంపెనీ అధినేత సుధాకర్ రెడ్డి మాట్లాడారు మంత్రి నారాయణ సార్ పిలుపుమేరకే వీఆర్సీ ఆధునీకరణ పనులు చూసామని... చూసిన వెంటనే ఒక స్కూల్ ను కూడా దత్తత తీసుకోవాలని అనిపించింది అన్నారు... మంత్రి నారాయణ గారి పిలుపుమేరకు మూలపేట బాలిక ఉన్నత పాఠశాల ఆధునీకరణ పనులు చేపట్టామన్నారు.. అడ్మిషన్స్ పెరిగితే అదనపు గదులు కూడా నిర్మిస్తామని ఆయన చెప్పారు.. డిఎస్ఆర్ ట్రస్టు ద్వారా అల్లూరులో ఇంటర్నేషనల్ స్థాయిలో స్కూల్, హాస్పిటల్ ,స్కిల్ డెవలప్మెంట్ లు నిర్వహిస్తున్నామని చెప్పారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ నందన్ తో పాటు డిప్యూటీ మేయర్ కుమార్ యాదవ్ ,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, 40 డివిజన్ ప్రెసిడెంట్ గండవరం నాని , వైస్ ప్రెసిడెంట్ గుమ్మడి రాజేశ్వరి.. టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దేవిరెడ్డి శారద ట్రస్టు సేవలు అభినందనీయం

**- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

**- టస్టులోని హైస్కూల్, ఆసుపత్రి, స్కిల్‌డెవలప్‌మెంటు సెంటర్‌ను సందర్శించిన మంత్రి నారాయణ**

**-ఇదే తరహాలో నెల్లూరునగరంలోని మున్సిపల్ పాఠశాలల అభివృద్ధికి కృషి**

**-మూలపేట బాలికల పాఠశాలను దత్తత తీసుకున్న డిఎస్ఆర్‌కు ధన్యవాదాలు**

**-ఈనెల 7న మంత్రి లోకేష్‌చే విఆర్ హైస్కూల్ ప్రారంభోత్సం, మూలాపేట బాలికల హైస్కూల్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన**

నెల్లూరు జూన్ 30.ఎల్లో సింగం




దేవిరెడ్డి శారద చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రశంసించారు. సోమవారం అల్లూరులోని డిఎస్ఆర్ ట్రస్టు ప్రాంగణంలోని హైస్కూల్, ఆసుపత్రి, స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్‌ను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ దేవిరెడ్డి శారదా ట్రస్టు నిర్వాహకులు దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి, దశరథరామిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి విద్య, వైద్యం పేదలకు చేరువ చేయడంలో విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. అల్లూరు మండలంలోని పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తున్నారని, వసతి సౌకర్యం కూడా కల్పిస్తున్నారన్నారు. ఇక్కడ సుమారు 400 నుంచి 500మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, అత్యాధునిక వసతుల్కెన కంప్యూటర్ ల్యాబ్స్, తరగతి గదులు చాలా బాగున్నాయని కితాబిచ్చారు. ఇదే తరహాలో నెల్లూరు నగరంలోని 54 మున్సిపల్ పాఠశాలలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతోనే డిఎస్ఆర్ ట్రస్టును సందర్శించినట్లు చెప్పారు. ఎక్కడ్కెనా బాగుంటే చూడడం దానిని ఆచరించడం తన విధానంగా మంత్రి చెప్పారు. అలాగే దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి నెల్లూరు నగరంలోని మూలాపేట బాలికల హైస్కూల్‌ను అభివృద్ధి చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. మూలాపేట బాలికల హైస్కూల్‌లో 14 తరగతి గదులు, ఇతర నిర్మాణాలను డిసెంబరులోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈనెల 7వ తేదీన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా నెల్లూరునగరంలోని విఆర్ మున్సిపల్ హైస్కూల్ ప్రారంభోత్సవం, మూలాపేట ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు పి-4లో భాగంగా మూలాపేట బాలికల హైస్కూల్‌ను దత్తత తీసుకొని అభివృద్ధి చేసేందుకు ముందుకొచ్చిన దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డికి మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో డిఎస్ఆర్ ట్రస్టు నిర్వాహకులు దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి, దశరథరామిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ట్రస్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్ళాలి, ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని ప్రజలు వివరించాలి

**-మంత్రి గొట్టిపాటి పర్యటనను విజయవంతం చేయాలి**

**-గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**



గిద్దలూరు జూన్ 30.ఎల్లో సింగం

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను అభివృద్ధిని ప్రజలకు తెలియచేయాలని గిద్దలూరు ఎమ్మెల్యే శ్రీముతుముల అశోక్ రెడ్డి గారు తెలుగుదేశం శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆరు మండలాల ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు తెలుగుదేశం కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమాన్ని వివరించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. జూలై 2వ తేదీన ప్రారంభం కానున్న ఈ కార్యక్రమంలో ప్రతీ తెలుగుదేశం కార్యకర్త పాల్గొని ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేసిన మంచిని తెలియచేయాలన్నారు.. అదే విధంగా ప్రతీపక్ష పార్టీ చేసే తప్పుడు ప్రచారాలను కూడా తిప్పి కొట్టాలన్నారు.అదే విధంగా జూలై 4వ తదీన రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రివర్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు గిద్దలూరు నియోజకవర్గంలోని రాచర్ల, కొమరోలు, కంభం మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కంభం పట్టణంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని ప్రజలకు తెలుపనున్నట్లు తెలిపారు. ఈ శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు గిద్దలూరు నియోజకవర్గంలోని రాచర్ల, కొమరోలు, కంభం మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, సుపరిపాలనలో తొలి అడుగు గిద్దలూరు నియోజకవర్గంలోని రాచర్ల, కొమరోలు, కంభం మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కంభం పట్టణంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని ప్రజలకు తెలుపనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో కూటమి శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని మంత్రిగారికీ ఘన స్వాగతం పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, సొసైటీ బ్యాంకు చైర్మన్లు, క్లస్టర్, యూనిట్, ఇంచార్జ్ లు, మండల నాయకులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం శ్రేణులు పాల్గొన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in